



# మధ్యాహ్న భోజన పథకం – ఆంధ్రప్రదేశ్
## పాఠశాల విద్యాశాఖ – అమరావతి

మధ్యాహ్న భోజన పథకం పరిధి

| పాఠశాలలో రకాలు | పాఠశాలలు | విద్యార్థులు |
|---|---|---|
| ప్రాథమిక పాఠశాలలు | **34812** | **1680000** |
| ప్రాథమికోన్నత పాఠశాలలు | **4931** | **970000** |
| ఉన్నత పాఠశాలలు | **5698** | **718417** |
| ప్రత్యేక శిక్షణా కేంద్రాలు | **64** | **3955** |
| జూనియర్ కళాశాలలు | **450** | **174683** |
| మొత్తం | **45955** | **3547055** |

లక్ష్యాలు:

- విద్యార్థులలో తరగతి గదిలో ఆకలి, పౌష్టికాహార లోపం తొలగించడానికి పాఠశాలలో నమోదు శాతం పెంచడానికి మరియు మహిళా సాధికారత కోసం మధ్యాహ్న భోజన పథకాన్ని 1 నుండి 10 వ తరగతి విద్యార్థులకు అన్ని ప్రభుత్వ / ఎయిడెడ్ పాఠశాలల్లోను ప్రత్యేక శిక్షణా కేంద్రాలల్లోను ప్రవేశపెట్టడం జరిగింది.ఈ పథకం జూలై 2018 నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు విస్తరించడం జరిగింది.
- 1నుండి 8 వ తరగతి విద్యార్థులకు అయ్యే మధ్యాహ్న భోజన వ్యయాన్ని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు 60%:40% ధమాషా లో భరిస్తాయి. ఇందుకు గాను రూ.424.00 కోట్లు కేటాయించబడినది.
- 9 మరియు 10 వ తరగతులు మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అయ్యే మధ్యాహ్న భోజన వ్యయం మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది. దీనికి గాను రూ. 219.15 కోట్లు కేటాయించడం జరిగింది.
- ప్రతి విద్యార్థికి వారానికి ఐదు కోడి గుడ్లు అందించడం జరుగుతుంది. ఈ వ్యయాన్ని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది. దీనికి రూ.266.72 కోట్లు కేటాయించడం జరిగింది.

| ప్రతిరోజు ఆహార పట్టిక | |
|---|---|
| రోజు | ఆహారం |
| సోమవారం | గ్రుడ్డు మరియు ఆకుకూర పప్పు |
| మంగళవారం | గ్రుడ్డు మరియు కాయగూరలతో పప్పు |
| బుధవారం | గ్రుడ్డు మరియు ఆకుకూర పప్పు |
| గురువారం | గ్రుడ్డు మరియు సాంబారు |
| శుక్రవారం | గ్రుడ్డు మరియు కూరగాయలతో పప్పు |
| శనివారం | పప్పు మరియు కూరగాయలతో చేయబడ్డ కూర |

| ఆహార నిబంధనలు | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఆహార రకాలు | Primary | | | Upper Primary | | |
| | Qnty (in gms) | Calories | Protein (gms) | Qnty (in gms) | Calories | Protein (gms) |
| బియ్యం | 100 | 350 | 6 | 150 | 510 | 12 |
| పప్పు | 20 | 60 | 4 | 30 | 100 | 4 |
| కూరగాయలు | 50 | 25 | 0 | 75 | 30 | 0 |
| నూనెమరియు కొవ్వు | 5 | 35 | 2 | 7.5 | 55 | 4 |
| ఉప్పు మరియు మసాలాలు | అవసరానికి సరిపడ | 0 | 0 | అవసరానికి సరిపడ | 0 | 0 |
| ఇంధనము | అవసరానికి సరిపడ | 0 | 0 | అవసరానికి సరిపడ | 0 | 0 |
| గ్రుడ్డు | వారానికి ఐదు | 160 | 12 | వారానికి ఐదు | 160 | 12 |
| మొత్తం | | 630 | 24 | | 855 | 32 |

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పత్యేక కార్యక్రమాలు:

- పధకం యొక్క పూర్తి అమలు ప్రక్రియను మరియు నిర్వహణను స్వయంచాలకం చేసిన మొదటి రాష్ట్రం.
- ఇందులోని ప్రత్యేక లక్షణాలు
    - ✓ Electronic తూకం
    - ✓ ఆధార్ ప్రమాణీకరణ వ్యవస్థ
    - ✓ బియ్యం యొక్క కేటాయింపు మరియు ముగింపును పర్యవేక్షించుట
    - ✓ వినియోగ వివరాలతో వాహనం ట్రాకింగ్
    - ✓ చరవాణి (Mobile) అనువర్తనం మరియు సందేశం (SMS) ద్వారా హాజరు పర్యవేక్షణ.
    - ✓ G2C మరియు G2G దరఖాస్తు విధానం పారదర్శకత.
- E-POS విధానం ద్వారా అవసరమైన మేరకు బియ్యం పాఠశాలలకు పంపిణి చేయబడుతుంది.
- మధ్యాహ్న భోజన సమాచారాన్ని ఆధార్ సంబందిత Child info సమాచారముతో అనుసంధానము చేయడం.
- ప్రధానోపాధ్యాయుల ఫోన్ నంబరు అనుసంధానము చేయడం.
- Bio Metric ద్వారా విధ్యార్దుల హాజరు లెక్కించడం జరుగుతుంది.

## మధ్యాహ్న భోజన నాణ్యత పెంపుదలకు అనుసరించవలసిన విధానాలు:

## ఆహార సంబందిత:

- ✓ వంటకు ముందు బియ్యం, పప్పును శుభ్రపరచాలి. ఎటువంటి అదనపు వ్యర్థాలు లేకుండా తీసివేయాలి.
- ✓ ఆకుకూరలు వంటకు వాడటానికి ముందే బాగా కడిగి కోయాలి. ఆకుకూరలు కోసిన తర్వాత కడగకూడదు.
- ✓ వంటకు ఉపయోగించే కూరగాయలు, పదార్థాలను గాలి తగిలేలా, పొడి మరియు చల్లటి ప్రదేశాలల్లో భద్రపరచాలి.
- ✓ కోడిగ్రుడ్డు పరిమాణం 45 గ్రాముల కంటె ఎక్కువ ఉంటేనే సరఫరాదారుల నుండి తీసుకోవాలి మరియు వారంలో 5 రోజులు గ్రుడ్లు పెట్టాలి.

## మౌళిక సదుపాయాలు:

- ✓ ఇంధనాలు, క్రిమిసంహారకాలు, సబ్బులు మరియు శుభ్రపరిచే పదార్థాలు వంట పదార్థాలకు దూరంగా తాళం వేసిన గదిలో భద్రపరచాలి.
- ✓ చెత్తను వంటశాల బయట మూత ఉండే డబ్బాలల్లో ఉంచి వెంటనే చెత్తను తీసివేయాలి.
- ✓ ఆహారాన్ని పాఠశాల భోజనశాల, వరండా/ తరగతి గది లేదా హాలు నందు వడ్డించాలి. ఆ ప్రాంతాన్ని శుభ్రముగా ఉంచాలి.

## పర్యవేక్షణ మరియు ఇతర అంశాలు:

- ✓ అన్ని పాఠశాలల యందు పాఠశాలల యాజమాన్య కమిటీని నియమించాలి మరియు వారి సమావేశాలు క్రమంగా నిర్వహించడం. ఈ కమిటీలు భోజన నాణ్యతను ప్రతిరోజు పర్యవేక్షించాలి.
- ✓ విద్యార్థుల కమిటీ మరియు ఉపాధ్యాయులు కలసి భోజనం తయారు చేయటం మరియు పాత్రలు శుభ్రము చేయుట వంటి విషయాల్ని పర్యవేక్షించాలి.
- ✓ మధ్యాహ్న భోజనాన్ని వడ్డించే ముందు తప్పనిసరిగా దాన్ని ఉపాధ్యాయుడు / ఉపాధ్యాయురాలు రుచిచూడాలి.
- ✓ చేతులు పరిశుభ్రంగా కడుగుకునే సౌకర్యాలు కల్పించాలి మరియు పిల్లలకు చేతులు పరిశుభ్రంగా ఎలా కడుక్కోవాలో శిక్షణ ఇవ్వాలి.
- ✓ వంట చేసే వారు, తప్పనిసరిగా నాణ్యతను పరిశుభ్రతను పాటించాలి. వీరు సంవత్సరంలో రెండుసార్లు ఆరోగ్య అర్హత పరీక్షలు జరిపించుకోవాలి.
- ✓ ఆహార ధాన్యాలను నేరుగా నేలమీద నిలువ ఉంచరాదు. చెక్కమీద నిలువ ఉంచాలి.
- ✓ పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం యొక్క ఆవశ్యకతను వివరించి వారిని మధ్యాహ్న భోజనం పాఠశాలలోనే చేయునట్లు ప్రోత్సహించాలి.





పాఠశాల విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము